ప్రజాశక్తి

బుధవారం 25 సెప్టెంబర్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

అరుదైన నేత సీతారాం ఏచూరి

ఆయన స్ఫూర్తితో మతోన్మాదంపై ఐక్య పోరాటం - సంస్మరణ సభలో వివిధ పార్టీల నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు



నివాళులర్పిస్తున్న విఎస్ఆర్ తదితరులు

దేశ రాజకీయాల్లో అరుదైన నేత సీతారాం ఏచూరి అని వివిధ పార్టీల నాయకులు అన్నారు. అన్ని రంగాల్లో ప్రావిణ్యం కలిగి, దేశ సమస్యలకు మార్క్సిస్టు దృక్పథంతో ప్రత్యామ్నాయాన్ని చూపిన నాయకుడు భౌతికంగా లేకపోవటం దేశానికి తీరని లోటనిన్నారు. ఏచూరి స్ఫూర్తితో లౌకిక, ప్రజాస్వామ్య, అభ్యుదయ శక్తులు ఐక్యంగా మతోన్మాద విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బ్రాడీపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో నగర కార్యదర్శి కె.నళినీకాంత్ అధ్యక్షతన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు రాజకీయంగా, ఆర్థికంగా సీతారాం ప్రత్యామ్నాయం చూపారని, ఆ దిశగా ఇతర పార్టీలను కలిపేందుకు కృషి చేసిన గొప్ప నాయకుడని చెప్పారు. రాజ్యాంగాన్ని, సమాఖ్య వ్యవస్థను బిజెపి నిర్వీర్యం చేస్తోందని, సమాఖ్య వ్యవస్థ లేకపోతే ప్రాంతీయ పార్టీల మనుగడ, వైవిధ్యం కలిగిన భారతదేశాన్ని చూడలేమని అన్నారు. ఏచూరి స్ఫూర్తితో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థ పరిరక్షణకు కృషి చేయాన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ 1991 ఆర్థిక సంస్కరణల దుష్ఫలితాలపై, ఉద్యమాల్లో ఏచూరి పెద్ద ఎత్తున పోరాడారన్నారు. మతతత్వంపైనా ఏచూరి పోరాడారని, లౌకిక పార్టీలన్నింటిని ఏకం చేయటంలో ముఖ్యపాత్ర పోషించారని గుర్తు చేశారు. మాజీ మంత్రి, టిడిపి నాయకులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఏచూరి విద్యార్థి దశలోనే అందరికీగా మార్గదర్శకంగా నిలిచారని, ఢిల్లీ జెఎన్‌యులో విద్యార్థి నేతగా ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగానికి సవరణ పెట్టి నెగ్గిన గొప్ప నాయకుడన్నారు. అన్ని

2లో

నామినేటెడ్‌పై నేతల్లో నిరాశ

తొలి జాబితాలో పిల్లి మాణిక్యరావు, నందం అబద్ధయ్యకు అవకాశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



చంద్రబాబుతో మాణిక్యరావు, అబద్ధయ్య

నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న కూటమి పార్టీ నాయకులకు తీవ్ర నిరాశ మిగిలింది. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా 20 కార్పొరేషన్ చైర్మన్లకు నేతలను ఎంపిక చేయగా ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ఇద్దరికి అవకాశం లభించింది. మంగళగిరికి చెందిన చేనేత కార్మిక నాయకులు నందం అబద్ధయ్యకు పద్మశాలీయ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు. బాపట్ల ప్రాంతానికి చెందిన పిల్లి మాణిక్యారావును లిడ్ క్యాప్ చైర్మన్‌గా ఎంపిక చేశారు.

జిల్లాలో గత ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం రాని అనేకమంది నాయకులు నామినేటెడ్ పోస్టులు ఆశించారు. టిడిపి, జనసేన, బిజెపిల నుంచి పదవుల కోసం ప్రయత్నించినా చాలా మందికి అవకాశం దక్కలేదు. తొలి జాబితాలో కేవలం 20 కార్పొరేషన్‌లకు మాత్రమే నియామకాలు జరిగాయని, ఇంకా 100 వరకు కార్పొరేషన్ పదవులు ఉన్నాయని టిడిపి నాయకులు చెబుతున్నారు. ఇప్పటికే సీనియర్‌లకు పదవులు దక్కక వారిలో కూడా అంతర్లీనంగా అసంతృప్తి ఉంది. తాము గెలిస్తే ఈసారి మంత్రి ఖాయం అని భావించిన నలుగురు సీనియర్ ఎమ్మెల్యేలకు తీవ్ర నిరాశ మిగిలింది. పార్టీ కోసం పనిచేసిన ద్వితీయ శ్రేణి నాయకులు కొత్త ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదన్న అసంతృప్తి టిడిపి వర్గాల్లో కూడా పెరుగుతోంది. ఈ దశలో పార్టీ కోసం పనిచేసి ఎన్నికల్లో టిక్కెట్ రాక నిరాశకు గురైన టిడిపి సీనియర్ నాయకులు జంగా కృష్ణమూర్తి, దాసరి రాజా మాస్టారు, దేగల ప్రభాకర్, ఉగ్గిరాల సీతారామయ్య, తాళ్ల వెంకటేష్, మన్నవ మోహన్ కృష్ణ, మన్నెం నాగమల్లేశ్వరరావు, కోవెలమూడి రవీంద్ర, పోతినేని శ్రీనివాసరావు, జనసేన నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఆళ్ల హరి, పార్వతీ నాయుడు,

2లో

జనాభా ప్రాతిపదికన రేషన్ దుకాణాల పెంపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : 800 కంటే ఎక్కువ రేషన్ కార్డులున్న దుకాణాల వివరాలను గుర్తించాలని, వీటి పరిధిలో సరుకుల పంపిణీ జాప్యమవుతున్న నేపథ్యంలో కొత్త దుకాణాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు రేషన్ దుకాణాల పునర్విభజనకు మార్గదర్శకాలు జారీ కాగా ఈనెల 30 నాటికి తహశీల్దార్‌లు మండలాలవారీ సమాచారంతో రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. దీనిపై దృష్టి సారించినట్లు పల్నాడు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎస్.పద్మశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 7 నియోజకవర్గాల్లోని 28 మండలాల్లో 6,45,110 రేషన్ కార్డులుండగా 1,289 చౌక దుకాణాల ద్వారా 18,36,475 మందికి నిత్యావసర సరుకులు అందజేస్తున్నారు. పునర్విభజన ద్వారా ఒక్కో రేషన్ దుకాణం పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లో 400-450, పట్టణ ప్రాంతాల్లో 500-550, రేషన్ కార్డులుండేలా చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు.

మళ్లీ భారీ వానలు



గుంటూరులో

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం రాత్రి ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. సోమవారం కురిసిన వర్షాలతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మంగళవారం కూడా కొనసాగాయి. గుంటూరు నగరంలో రాత్రి 10.30 గంటల నుంచి వరకు భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

మళ్లీ పొంగిన చంద్రవంక

ప్రజాశక్తి - మాచర్ల రూరల్



చంద్రవంక వాగు

వెల్దుర్తి, మాచర్ల మండలాల్లో సోమవారం రాత్రి భారీ వర్షాలు కురవటంతో మాచర్ల చంద్రవంక మరోమారు పొంగిపొర్లింది. మాచర్లకు పై ఎత్తున ఉన్న వెల్దుర్తి, దుర్గి మండలంలో సోమవారం రాత్రి 11 గంటల నుండి తెల్లవారుజాము వరకు వర్షం పడింది. గతంలో కురిసిన వర్షాలకు ఆయా ప్రాంతాల్లో చెరువులు, కుంటలు నిండి ఉండటంతో రాత్రి కురిసిన వర్షంతో చంద్రవంక ఉధృతంగా ప్రవహించింది. మాచర్ల-జమ్మలమడక రహదారిలోని చంద్రవంక లోలెవల్ బ్రిడ్జిపై నుండి 3 అడుగుల ఎత్తులో నీరు ప్రవహించటంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాగును మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ నాగేశ్వరరావు, ఇతర అధికారులు, పోలీసులు పరిశీలించారు. జెసిబితో కల్వర్టు వద్ద అడ్డుగా ఉన్న వ్యర్థాలను తొలగించారు. ప్రజలు రాకపోకలను నిలిపేశారు.



తుళ్లూరు ఎస్సీ కాలనీలో

ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరు పరిసర గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఉరుములు

2లో

విగ్రహ నిమజ్జనంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



మృతుడు రఫీ (ఫైల్)

గణేష్ విగ్రహ నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది. నిమజ్జనం సందర్భంగా సాగర్ కాల్వలకు దిగిన యువకుడు మృతి చెందిన ఘటన సత్తెనపల్లిలో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. సత్తెనపల్లి పట్టణంలోని 18వ వార్డుకు చెందిన షేక్ మహమ్మద్ రఫీ (19) గుంటూరు బ్రాంచ్ కాల్వలో పడి మృతి చెందాడు. సత్తెనపల్లి పట్టణంలోని వడ్డవల్లి 18వ వార్డు పీర్ల చావిడి వద్ద వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని మండలంలోని మండలం లక్కరాజుగార్లపాడు సమీపంలో ఉన్న గుంటూరు బ్రాంచ్ కాల్వలో నిమ్మజనం చేసేందుకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. గుంటూరు బ్రాంచ్ కాల్వ వద్ద నిమజ్జనం చేసే క్రమంలో షేక్ మహమ్మద్ రఫీ, గండెపల్లి తిరుపతిరావు కాల్వలోకి దూకారు. ఇది గమనించిన స్నేహితులు తాడు సహాయంతో కాపాడే ప్రయత్నం చేశారు. తిరుపతిరావును స్నేహితులు కాపాడగలిగినా రఫీ మాత్రం గల్లంతయ్యాడు. అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టడంతోపాటు అమరావతి నుండి గజ ఈత

2లో

మొదటి పేజీ తరువాయి

విగ్రహ నిమజ్జనంలో యువకుడు మృతి

గాళ్లను రప్పించి వెదికారు. ఇది తెలిసిన పట్టణ ప్రజలు భారీగా కాల్వ వద్దకు చేరకున్నారు. మంగళవారం రాత్రి యువకుడి మృతదేహం లభ్యమైంది. మృతుని తండ్రి ఫీర్ బుడే, భవన నిర్మాణ కార్మికుడు కాగా, తల్లి జాకీరాలు కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వీరికి షేక్ మహమ్మద్ రఫీతోపాటు కుమార్తె షేక్ సల్మా ఉన్నారు. రఫీ 10వ తరగతి వరకు చదివి తండ్రితో పాటు పనులకు వెళుతున్నాడు. నిర్జీవంగా పడివున్న కొడుకును చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

నామినేటెడ్‌పై నేతల్లో నిరాశ

పలువురు బిజెపి నాయకులు నామినేటెడ్ పదవులు ఆశించారు. జనసేన, బిజెపి నాయకుల్లో ఒక్కరికి కూడా అవకాశం దక్కలేదు. టిడిపి నాయకుల్లో దాదాపు ప్రతి నియోజకవర్గం నుంచి ఇద్దరు ముగ్గురు నాయకులు పదవులు ఆశిస్తున్నా వారిలో ఎవరికి పదవులు వస్తాయన్నదీ ప్రశ్నార్థకంగా మారింది. మంగళవారం ప్రకటించిన రెండు పదవుల్లో మంత్రి నారా లోకేష్ గత ఎన్నికల్లో తన విజయంకోసం కృషి చేసిన నందం అబద్దయ్యకు పదవి ఇవ్వాలని సిఫార్సు చేశారు. పిల్లి మాణిక్యారావుకు అవకాశం కల్పించాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ సిఫార్సు చేసినట్టు తెలిసింది. పలువురు నాయకులకు ఇప్పటికే కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సిఫార్సు చేసినా ఆ పేర్లను ఇంకా పరిగణలోకి తీసుకోలేదని తెలిసింది. నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయులు కూడా మరికొంత మంది పేర్లు సిఫార్సు చేసినా వీరికీ అవకాశం రాలేదు. ఎంపిలు సిఫార్సులు చేసిన వారికి రెండో జాబితాలో అవకాశం ఇస్తారని తెలుస్తోంది. జనసేన, బిజెపి నాయకులకు పవన్ కల్యాణ్, పురందేశ్వరి పలువురికి సిఫార్సు చేసినా వీరిలో జిల్లా నుంచి ఎవరికి అవకాశం రాలేదు. వీరి పేర్లు కూడా భవిష్యత్తులో నియమించే వాటిల్లోకి పరిగణలోకి తీసుకుంటారని చెబుతున్నారు.

మళ్లీ భారీ వానలు

మెరుపులతో జోరువాన కురిచింది. పల్లపు ప్రాంతాల్లో నీరు పెద్దఎత్తున నిలిచింది. దాదాపు గంటపాటు వర్షంతో రోడ్లపై నీరు ప్రవహించింది. తుళ్లూరు, రాయపూడి, పెదపరిమి, దొండపాడు, బోరుపాలెం తదితర గ్రామాల్లో ఎస్సీ కాలనీల్లోని పల్లపు ప్రాంతాల్లో నీరు నిలిచింది. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ సిఆర్‌డిఎ నిధులతో రాజధాని అమరావతి గ్రామాల్లో పెద్దఎత్తున సిమెంట్ రోడ్లు వేశారేగాని, సైడ్ కాల్వల నిర్మాణాన్ని పట్టించుకోలేదు. కొన్ని గ్రామాల్లోనే సైడ్ కాల్వలు నిర్మించారు. దీంతో అధిక వర్షం కురిసినప్పుడు నీరు రోడ్లపై ప్రవహిస్తోందనే విమర్శలు వస్తున్నాయి.

రామిరెడ్డి తోటలో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు

ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు తమ పరిధిలోని ప్రాంతాల్లో ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం కమిషనర్ సగర కాలనీ, రామిరెడ్డి తోట, ఓల్డ్ క్లబ్ రోడ్ ప్రాంతాల్లో పర్యటించి, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలను సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకొని సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తొలుత సగర కాలనీలోని పలు వీధులను పరిశీలించారు. సదరు ప్రాంతంలో మెయిన్ రోడ్ కి చాలా లోతట్టుగా ఉన్నందున లెవల్స్ సేకరించాలన్నారు. అనంతరం రామిరెడ్డి తోట మొదటి లైన్‌ను పరిశీలించి, డ్రైన్‌లోకి వెళ్లాల్సిన నీరు వర్షం వలన వెళ్లకుండా రోడ్ల మీదకు రావడం, బురద ఉండడం గమనించి సంబందిత ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రోడ్ల మీద ఉన్న బురదను దగ్గర ఉండి కార్మికులతో శుభ్రం చేయించారు. ప్రజలు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రామిరెడ్డి తోట 1వ లైన్ లో నీరు నిల్వ ఉండకుండా, శాశ్వత పరిష్కార మార్గాలతో ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను, డ్రైన్ల మీద ఉన్న ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళికాధికారులను ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ ఎం.శ్రీవల్లి, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ సుందర్రామిరెడ్డి, ఏడిహెచ్ రామారావు, ఏసిపి అజయ్ కుమార్, ఎంహెచ్ఓలు రామారావు, ఆనంద కుమార్, ఎస్ఎస్ ఆయుబ్ ఖాన్, డిఈఈ రాము తదితరులు పాల్గొన్నారు.

అరుదైన నేత సీతారాం ఏచూరి

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలు గుర్తించుకోదగిన వ్యకి అన్నారు. మరణం తర్వాత కూడా తాను సమాజానికే ఉపయోగపడాలని, భౌతికకాయాన్ని ప్రయోగాలకు అర్పించటం ఆదర్శనీయమన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజం బాగుటుందన్నారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి మస్తాన్‌వలి మాట్లాడుతూ మరణించే ముందు వరకూ ఆయన జాతీయ, అంతర్జాతీయ అంశాల గురించి ఆలోచించారని, చివరి ఊపిరి వరకూ ఉద్యమాలతోనే మమేకం అయ్యారని అన్నారు. తమలాంటి ఎంతో మంది నాటి విద్యార్థి నేతలకు ఏచూరి స్ఫూర్తి అని, పదవుల కోసం కాకుండా సిద్ధాంతం కోసం నిలబడ్డారని అన్నారు. జాతీయత, దేశభక్తి గురించి మతోన్మాదులు చెప్పాల్సిన అవసరం లేదని, స్వాతంత్ర్య ఉద్యమంలో త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని ప్రకటించి, దీటుగా బదులిచ్చిన ధీశాలి అని కొనియాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ కమ్యూనిజంలో, లౌకికవాద అంశాల్లో ఎంతో ప్రావిణ్యం ఉన్న నేతను కోల్పోవటం వామపక్ష, ప్రజాతంత్ర, అభ్యుదయ శక్తులకు తీరని లోటన్నారు. భౌతికంగా ఏచూరి లేకపోయినా ఆయన ఆలోచనలు బతికే ఉంటాయన్నారు. అన్ని రంగాల్లో ప్రవేశం ఉన్న ఏచూరి లాంటి వ్యక్తిని అరుదుగా చూస్తామన్నారు. మతోన్మాద శక్తులకు ప్రత్యామ్నాయంగా 2024 ఎన్నికల్లో 'ఇండియా' వేదిక ఏర్పాటులో ముఖ్యభూమిక పోషించారని చెప్పారు. సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ బిజెపిని బలహీన పర్చాలని, ఓడించాలని సిపిఎం విధాన నిర్ణయం ఆదిశగా 'ఇండియా' బ్లాక్ ఏర్పాటులో ఏచూరి ముఖ్యపాత్ర పోషించారన్నారు. కొంత మేరకు ఇండియా వేదిక విజయం సాధించిందన్నారు. బిజెపి నేడు దేశంలో అత్యంత నియంతృత్వ విధానాలు అమలు చేస్తోందని, ప్రజాస్వామ్య వాదులు, ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయించి వేధిస్తోందని చెప్పారు. సీతారాం ఏచూరి స్ఫూర్తితో బిజెపి విధానాలపై పోరాడాలన్నారు. డిబిఎఫ్ నాయకులు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ వామపక్షాలకు జెఎన్‌యు స్ఫూర్తికేంద్రం అన్నారు. విద్యార్థి దశలో తమకు ఏచూరి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఆర్థిక సంస్కరణల తర్వాత వచ్చిన పెడధోరణులపై జరిగిన పోరాటంలో ఏచూరి ముఖ్యపాత్ర పోషించారన్నారు. విరసం నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో అందరూ సభ్యులు తప్ప పార్లమెంటేరియన్‌లు చాలా తక్కువని, ఏచూరి గొప్ప పార్లమెంటేరియన్ అని అన్నారు. రాజకీయ నాయకులు వచ్చే ఎన్నికల్లో గెలవటానికి ప్రణాళికలు రచిస్తే రాజనీతిజ్ఞులు ప్రజా సంక్షేమానికి దీర్ఘకాలిక లక్ష్యాలతో కృషి చేస్తారని, అటువంటి గొప్ప రాజనీతిజ్ఞుడు ఏచూరి అని కొనియాడారు. ఆయన మంచి అధ్యయన శీలి అని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ నాడు విద్యాసంస్థలు విలువలతో కూడిన విద్యను అందిస్తూ దేశానికి నాయకుల్ని తీర్చిదిద్దాయని, నేడు వ్యాపారవేత్తలను, కార్పొరేట్ రాజకీయ నాయకుల్ని తీర్చిదిద్దుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. తొలుత ఏచూరి చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తలు పూలు వేసి నివాళి అర్పించారు.



మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు, వేదికపైన వి శ్రీనివాసరావు తదితరులు


మాట్లాడుతున్న కొరివి వినయ్‌కుమార్


మాట్లాడుతున్న సిఎస్ఆర్ ప్రసాద్


మాట్లాడుతున్న లక్ష్మణరెడ్డి


మాట్లాడుతున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్


మాట్లాడుతున్న మస్తాన్‌వలి


మాట్లాడుతున్న జంగాల అజయ్‌కుమార్


మాట్లాడుతున్న పాశం రామారావు

ఇంటి పరిసరాల్లో పిచ్చిచెట్లు తొలగింపు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆమె ఎదురు చూడలేదు. తనతో పాటు నలుగురిని కూడగట్టి నివాస ప్రాంతాల మధ్యలో ఉన్న పిచ్చి చెట్లను తొలగించారు. అనేక సార్లు మున్సిపల్ అధి కారులకు సమస్య విన్నవిం చినా పట్టించు కోలేదు. అడవిలాగా పెరిగిన నివాస ప్రాంతాల మధ్యలో పిచ్చిచెట్లు ఉండటం వల్ల విషసర్పాలు



వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. నడవడానికి దారి కూడా కనబడకుండా పెరిగిన పిచ్చిచెట్లను తొలగించాలని అనేక సార్లు స్థానిక సిపిఎం నాయకులు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. దీంతో సిపిఎం నాయకులు కట్టా మేరి నేతృత్వం వహించి తన ఇల్లే కాకుండా చుట్టుపక్కల ఉన్న అందరి కోసం పిచ్చిచెట్లను తొలగించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏపీ ఎస్ఆర్ఎంలో ఘనంగా 'టీచర్స్ డే' వేడుకలు

డాక్టర్ సుదర్శన్‌కు హెచ్‌బి తివారి బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డు

మరో తొమ్మిది మందికి ఉత్తమ అధ్యాపకుల అవార్డులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

భారీ వర్షాలు, వరదల కారణంగా ఈ నెల 5న వాయిదా పడిన ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలను ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా బోధన, పరిశోధన, వర్సిటీ అభివృద్ధికి దోహదపడుతున్న పలువురు ప్రొఫెసర్లను యూనివర్సిటీ యాజమాన్యం అవుట్ స్టాండింగ్ బెస్ట్ ఫ్యాకల్టీలుగా ఎంపిక చేసి సత్కరించారు. ఒక్కొక్కరికీ రూ.50 వేల నగదు పారితోషికం, జ్ఞాపికలను అందజేసి గౌరవించారు. ఇన్చార్జి వీసీ డాక్టర్ సీవీ టామి, వర్సిటీ ముఖ్య సలహాదారు ఆచార్య వజ్ఝా సాంబశివరావు, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్, డీన్లు డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ విష్ణుపత్‌లు వీరికి అవార్డులను ప్రదానం చేశారు. బయోలాజికల్ సైన్సెస్ విభాగానికి చెందిన డాక్టర్ సుదర్శన్ గోవింద రాజన్‌కు ప్రొఫెసర్ విఎస్ రావు ఫౌండేషన్ ద్వారా ప్రతిష్టాత్మక హెచ్‌బి తివారీ బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డును ప్రదానం చేశారు. ఆనంతరం మరో 9 మందికి యూనివర్సిటీ అవుట్ స్టాండింగ్ అవార్డులను ప్రదానం చేశారు. వీరిలో డాక్టర్ కార్తికేయన్, డాక్టర్ మాగంటి లక్ష్మీశిరీష, డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ మహేశ్ కుమార్, డాక్టర్ రాజపాండియన్, డాక్టర్ సవ్యసాచి చక్రవర్తి, డాక్టర్ అనుమలమూడి సతీష్, డాక్టర్ సునీల్ చిన్నదురై, డాక్టర్ విమల్ బాబులు ఉన్నారు. యూనివర్సిటీ యాజమాన్యం ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ప్రొఫెసర్లకు జ్ఞాపికలను ప్రదానం చేసి గౌరవించింది. ఈ ఏడాది యూనివర్సిటీ విద్యార్థులు మరో 10 మంది ప్రొఫెసర్లను ఉత్తమ ప్రొఫెసర్లుగా ఎంపిక చేసుకుని వారే స్వయంగా సత్కరించారు. యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, మహిళా విభాగం ప్రతినిధి నివేదా వీరికి జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. టీచర్స్ డే వేడుకలకు దశ్యమాధ్యమ పద్ధతిలో ముఖ్య అతిథిగా హాజరైన ముంబయి ఐఐటీ పూర్వ డైరెక్టర్ ఆచార్య దేవాంగ్ వీ కాకర్ యూనివర్సిటీ ప్రొఫెసర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. యూనివర్సిటీ సలహాదారు ఆచార్య వజ్ఝా సాంబశివరావు తన ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు.





రాణించిన విద్యార్థినులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు, పిఇటి

మండల స్థాయి క్రీడల్లో బాలికల సత్తా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

క్రీడా పోటీల్లో సత్తెనపల్లి జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. మండలంలోని నందిగామ జెడ్పి పాఠశాలలో ఇటీవల జరిగిన మండల స్థాయి పోటీల్లో పలువురు జిల్లా జట్లకు ఎంపికయ్యారు. కబడ్డీ, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్-14, 17 విభాగాల్లో వై.యామినిశ్రీ, ఆర్.మానస, షేక్ హమీమూన్, షేక్ షమీరా సయ్యద్ అఫ్రోజ్, ఎ.శ్రీలక్ష్మి, ఎస్, అఫ్రోజ్, ఎస్.అక్షయ, అమూల్య, చైత్ర, తాహేరాభాను ఎంపికయ్యారు.

అథ్లెటిక్స్... 100 మీటర్ల పరుగు సీనియర్ విభాగంలో జి.సాయి ప్రియాంక, జూనియర్ విభాగంలో పి.హేమలత ప్రథమ స్థానం, 200 మీటర్ల సీనియర్ విభాగంలో ప్రియాంక, జూనియర్ విభాగంలో హేమలత ద్వితీయ స్థానం, 400, 800 మీటర్ల పరుగు సీనియర్ విభాగంలో టి.మహాలక్ష్మి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. షాట్‌పుట్ సీనియర్ విభాగంలో ఎం.దీపిక మొదటి స్థానం, జూనియర్ విభాగంలో పి.హేమలత మూడవ స్థానం, డిస్క్ త్రో సీనియర్ విభాగంలో ఎం.దీపిక మొదటి స్థానం సాధించారు. 400x400 రిలే సీనియర్ విభాగంలో టి.మహాలక్ష్మి టీమ్, 400x100 మీటర్ల రిలే సీనియర్ విభాగంలో అక్షయ టీమ్, జూనియర్ విభాగంలో హేమలత టీమ్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. లాంగ్ జంప్ సీనియర్ విభాగంలో వాసవి తృతీయ స్థానం, చెస్‌లో కె.సాయిలహరి, కె.జ్యోతి, వి.భవ్యాంజలీ ఎంపికయ్యారు. వీరిని పాఠశాల హెచ్ఎం జె.మాధవీలత, పిఇటిలు కె.సునీత, శివగోవర్దన, పి.శాస్త్రీ అభినందించారు.

వాహనం ఢీకొని కార్మికుడు మృతి

ప్రజాశక్తి - నకరికల్లు



మృతుడు రామయ్య (ఫైల్)

మండల కేంద్రమైన నకరికల్లులోని అద్దంకి-నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం.. నకరికల్లుకు చెందిన కేలం రామయ్య (46) పిడుగురాళ్ల గోతాల మిల్లులో కార్మికునిగా పని చేస్తుంటాడు. ప్రతిరోజు మాదిరే మిల్లులో పనిచేసుకొని తెల్లవారుజామున గ్రామానికి చేరుకొని రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుని భార్య సత్యవాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చల్లా సురేష్ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

చోరీ కేసులో ఒకరు అరెస్టు

ప్రజాశక్తి - కొల్లిపర



బైక్ చోరీ కేసులో ఒకర్ని అరెస్టు చేయడంతోపాటు నిందితుని వద్ద రూ.3.20 లక్షల విలువైన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెనాలి రూరల్ సిఐ బి.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. మండల కేంద్రమైన కొల్లిపరకు చెందిన అమ్మిరే ఆనంద కిషోర్ అలియాస్ చోటు జల్సాలకు అలవాటుపడి చోరీలకు పాల్పడుతున్నాడు. సోమవారం రాత్రి వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేయగా చోరీ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఖరీదైన వాహనాలకు జిపిఎస్ అమర్చుకోవాలని వాహనదార్లకు సూచించారు. నిందితుని అరెస్టులో ప్రతిభ చూపిన ఎస్ఐ టి.కోటేశ్వరరావు, ఎఎస్ఐ పోతురాజు, సిబ్బందిని అభినందించారు.

డాక్యుమెంట్ పోయినది

పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, యల్లమంద గ్రామ నివాసి అయినా కూనిశెట్టి లక్ష్మీ చైతన్య w/o ఆదినారాయణ రావు డోర్ నెంబర్ 1/86 యావన్మందికి తెలియజేయునది ఏమనగా యల్లమంద నుండి బైకు మీద గుంటూరు రోడ్డు 8/9/2024 తేదీన జిరాక్స్ కోసం రాగా సాయి నగర్, ఫ్లాట్ నెంబర్ 19, గల ఖాళీ స్థలం లింక్ డాక్యుమెంట్ నెంబర్ 21264/2011 కనపడకుండా పోయినవి ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ కి తెలియజేయగలరు.

Notice
IN THE COURT OF THE V ADDL.DIST. JUDGE:: GUNTUR
M.V.O.P.No:1080 / 2023

Between:
Maddala Ramana .... Petitioner
And
N.M.Rasool Raju and Others
......Respondents

To,
R1: N.M.Rasool Raju, S/o. Noor Mohamed, R/o. 4C, Sivan Koil Street. Kayalapattinam, Tiruchendur. Tuticorin

పై నెంబరు O.P లోని పిటీషనర్ యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P. లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు నోటీసులు పంపించినను ముట్టనందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది:23-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-10-2024

భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి,
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో.
ఓ.ఎస్ నెం. 322/23

బిట్వీన్:
తన్నీరు సీతారావమ్మ.. . .. వాది
V/S
గోగుల ప్రసాద్... ... ప్రతివాది
గోగుల ప్రసాద్ S/o దాసు @ వెంకట దాసు, R/o D.No:31-193/C, ఏనుగుపాలెం రోడ్డు, మిర్చి యార్డు దగ్గర, వినుకొండ గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబర్ గల దావాని పరిహారం నిమిత్తం నీ మీద దావా దాఖలు చేసి ఉండడం మీరు శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ది. 30-09-2024 న ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా ది. 30-09-2024

ఇట్లు.
త్రిపురం రామకృష్ణ ,
అడ్వకేట్ అండ్ నోటరీ
చిలకలూరిపేట.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో...
A.S: 114/2024

ఉండవల్లి చిన్న హనుమయ్య ....అప్పిలెంట్
మరియు
పఠాన్ సిరాజ్ భాష @ సిరాజ్ అహ్మద్ మరియు కొందరు ఇతరులు . .....రెస్పాండెంట్స్.
To,
కలగుట్ల అంజిరెడ్డి s/o రామిరెడ్డి, సర్వర్ ఇన్ ఎల్లయ్య హెూటల్, చిలకలూరిపేట పట్టణం, పల్నాడు జిల్లా.

పై నెంబరు అప్పీలులో మీకు అనేక పర్యాయములు కోర్టు వారి నుండి అప్పీలు నోటీసులు జారీ చేయించగా మీరు నోటీసులు తీసుకోని కారణంగా ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది. 14-10-2024 వాయిదా అయి వున్నది. కావున సదరు వాయిదా రోజు ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల అప్పీలు మీ పరోక్షమందు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా ది.14-10-2024 **ఇట్లు**

బి.అనిల్ కుమార్,
అప్పిలెంట్ తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా

IN THE COURT OF THE HON'BEL FAMILY COURT JUDGE AT: SECUNDERABAD
I.A.No.116 OF 2024
IN
F.C.O.P.No. 571 of 2019

BETWEEN:
K.Sateesh ...Petitioner

AND

K.Niharika ...Respondent
To,
K.Niharika W/o.K.Srikanth, R/o. 13-2-261, 13th Ward, Railway Station Road, Macherla Town, Guntur District, Andhra Pradesh

Please take notice that the petitioner filed a set-aside petition in the case and the Hon'ble court ordered to serve notice to you and the matter posted on 29/10/2024.Please appear on the said date before the Hon'ble court by yourself or through your advocate otherwise the matte will be decided as per law.

Sd/-
K.V.L.Narsimha Murthy
Advocate
103, ASHOKA CHAMBERS
ADARSH NAGAR
HYDERABAD-63
Cell:9848416979

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
యం.వి.ఒ.పి.నెం: 628 / 2022

బిట్వీన్:
బెల్లంకొండ సాంబయ్య ...... పిటీషనరు
మరియు
వి.కోటి రెడ్డి వగైరాలు .....రెస్పాండెంట్లు
టు,
R-1: V.కోటి రెడ్డి, తండ్రి.సాంబి రెడ్డి, డోర్ నెం.5-47, జొన్నలగడ్డ గ్రామం, గుంటూరు జిల్లా-522034, (మోటార్ సైకిల్ ఓనర్, నెం: AP 07 BM 0131).

పై నెంబరు O.P లో పిటీషనర యాక్సిడెంట్ కు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P. లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది: 28-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:28-10-2024

ఐ.రాంబాబు,
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.

ప్రకటన

నా క్లయింటున్నూ, గుంటూరు జిల్లా, కాజా, డోర్ నెం. 2-54 కాపురస్తులు తలకాయల (లేటు) వెంకట రమణ గారి కుమారుడు తలకాయల సుధీర్ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా:

నా క్లయింటు ది.24. 09.2023వ తేదీన వారి తండ్రిగారి పేర గల గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, కాజ గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన, కాజ గ్రామ డి.నెం. 350రు దాఖలా, ప్లాటు నెం.11రుకు దక్షిణము వైపు భాగము య. 0-02ట్లు లేక చ.గ. 96.8ల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలముకు సంబంధించిన ది.12.07.1999వ తేదీన రిజిష్టరు కాబడిన దఖలు దస్తావేజు నెం. 2158/1999ను మరియు ఇతర కాగితములను ఒక కవర్ నందు పెట్టుకొని వారి ఇంటి నుండి మోటార్ సైకిల్‌పై మంగళగిరి బ్యాంకు పని నిమిత్తం బయలుదేరి మంగళగిరి బస్టాండ్ చేరుకొని చూచుకొనగా మోటార్‌సైకిల్‌కి తగిలించిన కవర్ కనబడియుండలేదు. వెంటనే సదరు కవర్ గురించి చుట్టుప్రక్కల వెతికిననూ, విచారించిననూ దాని యొక్క ఆచూకీ తెలియలేదు. ఈ విషయమై పోలీసు రిపోర్టు కూడా ఇచ్చియున్నారు. కావున పై తెలిపిన దస్తావేజు కవర్ ఎవరికైననూ దొరికిన యెడల, ఈ దిగువ తెలిపిన అడ్రస్సుకు స్వయముగా గాని, రిజిష్టరు పోస్టు ద్వారా గాని అందజేయగలరు. అట్లు గాక సదరు దస్తావేజు దొరికిన వ్యక్తి ఎవ్వరైననూ, వాటిని ఉపయోగించి ఎట్టి లావాదేవీలు జరిపిననూ అవి నా క్లయింటును బైండు చేయజాలవని మరియు అట్టివారిపై నా క్లయింటు చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

కొలనుకొండ,
తేది:24-9-2024 **కంచర్ల త్రినాథ్ కుమార్,**
న్యాయవాది, కొలనుకొండ.
సెల్: 9908015980

IN THE COURT OF THE II ADDL.DIST.JUDGE:: GUNTUR
IA No 1211/2022 IA No.1550/2023 and IA No.1551/2023 in OS No.159/2014

Between:
Nimmagadda Rama Brahma Sastry
...Petitioner
And
Kota Lakshma Reddy and Others
..... Respondent

To,
R-1: kota Lakshma Reddy, S/o.Koti Reddy, R/o.Adavi thakkellapadu(Vil), Hamlet of Pedanandipadu Village, Guntur Rural and Guntur Dist.

ఈ నెంబరు దావా IA No.1211/2022 ది.02-08-2023 డిస్మిస్ ఫర్ డిఫాల్ట్ అగుట వలన సదరు పిటీషనును రెస్టోరేసన్ కొరకు పైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా సదర పిటీషన్లు ఐ.ఎ.నెం. 1550/2023 సెక్షన్-5 మరియు ఐ.ఎ.నెం. 1551/2023 రెస్టోరేసన్ పిటీషన్లు దాఖలు చేసి పై కోర్టు నుండి ఆర్-1 అయిన మీకు అనేక సార్లు నోటీసులు పంపియున్ననూ, కానీ మీరు వాటిని తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీస్ నిమిత్తం పేపర్ పబ్లికేషన్ కొరకు ఆర్డర్ వేసి ఉన్నారు. కావున మీరు ది.15-10-2024 న ఉ.గం.10:30ని.లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేని యెడల సదరు ఐ.ఎ.నెం. 1550/2023 & 1551/2023 ర్లు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది .

M.S.P.V. Ramana Murthy,
Advocate for Petitioner, Guntur.

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL. CIVIL JUDGE(SENIOR DIVISION)::GUNTUR
S.O.P No: 69 / 2024

Between :
1)Gali Kamal Satwik,(Being minor rep:By his Gaurdianship Gali Vinay Kumar),S/o. Gali Lalitha Kumari,2)Gali Vinya Kumar, S/o.Gali Nagaraju, Both are R/o.Door No. 8-3-108, Buchaiah Thota, 4th Line, Guntur(City&Dt),3) Gali Karthik Kumar ,S/o. Gali Nagaraju,R/o. Door No. 8-3-159, Buchaiah Thota, 4th Line, Guntur(City&Dt). .... Petitioners
And
Andhra Pradesh Government Director of Insurance, Joint Director District Insurance Office, Guntur, Guntur (District). .... Respondent

పై నెంబరు యస్.ఓ.పి.పిటీషనులోని పిటీషనర్లు లేటు గాలి లలితా కుమారి యొక్క డెత్ బెనిఫిట్స్ అయిన పిటీషన్ దాఖలు షెడ్యూలు ఆస్తిని రెస్పాండెంటు వారి వద్ద నుండి 1వ పిటీషనరు పొందుటకు వారసత్వ సర్టిఫికేట్ కొరకు దాఖలుచేయగా సదరు పిటీషనులో ఎవరికైనా అభ్యంతరములు వగైరాలు ఉన్న యెడల తెలుపుకొన వలసినదిగా కొరుచూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.23-10-2024కి** వాయిదావేశారు. కావున వాయిదా రోజు అభ్యంతరములు ఉన్న వారు పై కోర్టు నందు హాజరై వారికి గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:23-10-2024

Dr. U. SUDHAKAR,
G. VENKATA RAMANA, , C.V. VEENA,
Advocates for Petitioners,Guntur, Cell:9989271781.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్), నరసరావుపేట
E.A. No. 79/2022 E.P. 287/2015
OS NO 31/1996

కొప్పురావూరి సత్య శ్రీ హర్ష @ శ్రీ హర్ష వగైరాలు
.... పిటీషనర్లు
మరియు
1. కాకరపర్తి రామచంద్రరావు వగైరాలు
... రెస్పాండెంట్లు

టు,
ఆర్2 : రాచమల్లు రాఘవయ్య, తండ్రి : వెంకటేశ్వర్లు, హైస్కూల్ రోడ్డు, చిలకలూరిపేట టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు ఇ.పి.లోని ఇ.ఎ. 79/2022 (క్లెయిమ్ పిటీషన్) లో మీకు పై కోర్టువారి నుండి ఇప్పటికి అనేక పర్యాయములు నోటీసులు జారీ చేయించగా మీరు నోటీసులు తీసుకోని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది.18-10-2024 కి వాయిదా అయివున్నది. కావున వాయిదారోజు పై కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల క్లెయిమ్ పిటీషన్ మీ పరోక్షమందు తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డర్)
వాయిదాతేది :18-10-2024

ఇట్లు
సిహెచ్.చిన్నపరెడ్డి,
పిటీషనర్ల తరపు అడ్వకేట్,
నరసరావుపేట.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 48,267
మిర్చి ఎగుమతి	: 46,245
మిర్చి నిల్వ	: 24,264

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 16,500
నెం.5	9,500 - 14,500
273	9,000 - 14,000
341	9,000 - 15,500
4884	13,000 - 13,500
నాన్ ఎసి	
తేజ	8,000 - 18,600
బడిగి	9,000 - 15,000
దేవనూరు డీలక్స్	9,000 - 15,500
తాలుకాయలు	5,000 - 15,500
ఎసి	
334	9,000 - 16,500
నెం.5	10,000 - 15,500
273	9,500 - 10,000
341	9,500 - 16,500
4884	10,000 - 13,600
తేజ	9,500 - 18,500
బడిగి	9,300 - 15,500
దేవనూరు డీలక్స్	10,500 - 16,500
తాలుకాయలు	5,000 - 10,500

ఉపాధి హామీ బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : ఉపాధి హామీ పనిదినాలు పెంచి కూలీలకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ డిమాండ్ చేశారు. సత్తెనపల్లి మండలం భీమవరం శాఖ మహాసభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాలను ఆమోదించారు. అన్నదాత సుఖీభవ పథకం విధివిధానాలను వెంటనే ప్రకటించాలని, ఓసీ కౌలురైతులకూ ఈ పథకాన్ని వర్తింపజేయాలని, కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని, ఎస్సీ, ఎస్టీ కాలనీలో సిసి రోడ్లు నిర్మించి పక్కా డ్రెయినేజీ కాల్వలు నిర్మించాలనే తీర్మానాలను మహాసభ ఆమోదించింది. అనంతరం నూతన కార్యదర్శిగా బుడగాల శివను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ పాల్గొన్నారు.


పెదకూరపాడు ఎంపిడిఒగా రామకృష్ణ



ప్రజాశక్తి - పెదకూరపాడు : మండల నూతన ఎంపిడిఒగా పి.రామ కృష్ణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కాకుమానులో పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో విజయనగరం జిల్లాలో 16 ఏళ్లపాటు ఇఒపిఆర్‌డిగా పని చేశారు. పెదకూరపాడు మండల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

డిసిహెచ్ఎస్‌గా రంగారావు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా డిసిహెచ్ఎస్‌గా రంగారావు బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స నిమిత్తం సెలవులపై వెళ్లారు. కోలుకున్న ఆయన వైద్య విధాన పరిషత్ కమిషనర్ సిరి ఆదేశానుసారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబును కలుసుకున్నారు. వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల ప్రక్షాళన దిశగా పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు.



వరద బాధితులకు శ్రీ కాకతీయ విద్యాసంస్థల రూ.5 లక్షల విరాళం

ప్రజాశక్తి - పెదకూరపాడు : వరద బాధితులకు నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని శ్రీ కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం సమీకరించిన రూ.5 లక్షల చెక్‌ను సిఎం చంద్రబాబుకు మంగళవారం అందించారు. దీంతోపాటు అన్న క్యాంటీన్‌కు మరో లక్షను వితరణగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్‌నూ కలిశారు. కార్యక్రమంలో శ్రీ కాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ ఎస్.సాంబశివరావు, సెక్రటరీ - కరస్పాండెంట్ డి.లలితబాబు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతోనే పోషకాహారం

ప్రజాశక్తి-యడ్లపాడు : పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన యడ్లపాడులోని పిఆర్ విజ్ఞాన కేంద్రంలో సిడిపిఒ శాంత కుమారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారంతో రక్తహీనత లోపం నుండి బయటపడొచ్చన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభాస్యం, గర్భిణులకు సీమంతాలు చేశారు. అనంతరం వంకాయలపాడు గురుకుల పాఠశాలను సందర్శించారు ప్రిన్సిపల్ హనుమంతరావు, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల నుండి పారిపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రిన్సిపాల్‌కు పలు ఆదేశాలు జారీ చేశారు.



సత్తెనపల్లి మండలం కంటెపూడిలో



కారంపూడి మండలం ఒప్పిచర్లలో

లాభసాటి వ్యవసాయం కోసం పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోందని కార్యక్రమాలు నిర్వహించగా సత్తెనపల్లి మండలం కంటెపూడిలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పంట మార్పిడి విధానం, పంటల యాజమాన్య పద్ధతులు తెగుళ్ళ నివారణ జాగ్రత్తలపై అవగాహన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాయకులు ఎం.రాంబాబు, కె.శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కారంపూడి

రైతు ప్రయోజనాల కోసమే పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని ఒప్పిచర్ల శివారులో చిరుమామిళ్ల. సుబ్బయ్య పొలంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. పెట్టుబడులు తగ్గించి దిగుబడులు పెంచేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. నాయకులు యు.లక్ష్మీనారాయణ, పి.పుల్లయ్య, పి.అంజయ్య, రాము, సురేష్ యాదవ్, శ్రీను, బి.రామాంజనేయులు, ఎంపిడిఒ జి.శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి యలమందరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

క్షేత్రస్థాయిలో పొలాల పరిశీలనతో రైతులకు మేలు జరుగుతుందని ఏఈఓ అప్పారావు అన్నారు. మండలంలోని ఇనిమెళ్ళ, భద్రుపాలెం గ్రామాల్లో పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. అనంతరం గ్రామసభలు ఏర్పాటు చేయగా తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు రైతులు కావాలని కోరారు. వీటి కోసం ఆయా రైతు సేవ కేంద్రాల నుండి ఇండెంట్ పెట్టినట్లు ఏఓ ఆర్.రామారావు తెలిపారు.

ప్రజాశక్తి- చిలకలూరిపేట : బొప్పూడి, తాతపూడి గ్రామాల్లో ఏవో టి.శ్రీలత మాట్లాడుతూ ప్రతి మంగళ, బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోందని నిర్వహిస్తామన్నారు. భూసార పరీక్షలు ఉపయోగాలు, ఇ-పంట నమోదు ఆవశ్యకతను, పంటయాజమాన్య పద్ధతులను వివరిస్తామన్నారు. పశు వైద్యాధికారిని డాక్టర్ దీప్తి పశుసంవర్ధకశాఖ ఆవశ్యకతను వివరించారు. ఎఇఒ జిపి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల : మండల కేంద్రమైన నాదెండ్ల, ఎండుగుంపాలెం గ్రామాల్లో పత్తి, మిర్చి పొలాలను మండల వ్యవసాయ అధికారి ఎ.హరిప్రసాద్ సందర్శించారు. కౌలు రైతుల గుర్తింపు కార్డు, పిఎం కిసాన్, పచ్చిరొట్ట ఎరువుల వాడకం, పత్తి పంటలో గులాబీ పురుగు యాజమాన్యంపై వివరించారు. పశు సంవర్ధకశాఖ డాక్టర్ సిహెచ్ సాంబశివరెడ్డి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం, ర్యాబిస్ వ్యాధి నివారణ కొరకు తీసుకోవాల్సిన చర్యలు, నట్టల నివారణ ప్రాముఖ్యత, గేదెల్లో పాల దిగుబడి పెంపొందించుటకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఎంపిడిఒ జాకీర్ హుస్సేన్, డాక్టర్ శ్రీలక్ష్మి వీఆర్వో ఆనంద్ కుమార్, విఎఎ అనుపమ, జీవన్, విహెచ్ఎ వేదవతి, ఎండుగుంపాలెం సర్పంచ్ పి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు : మండలంలోని దొడ్లేరు, అందుకూరు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మండల వ్యవసాయాధి కారి వేణుగోపాల్ మాట్లాడారు. విత్తన శుద్ధి, పంటల ప్రణాళిక, పంట మార్పిడి, రకాల ఎంపిక, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయనిక ఎరువుల వినియోగంపై వివరించారు. రైతు సేవ కేంద్ర సిబ్బంది కమల, దివ్య మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు : పత్తిలో గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించటానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శాంతి సూచించారు. మండలంలోని గారపాడు, హుస్సేనగరం గ్రామాల్లో పొలాలను సందర్శించారు. లింగాకర్షక బుట్టలో 8 రెక్కల పురుగులు వరుసగా 3 రోజులు గమనిస్తే ప్రొఫెనోఫాస్ 400 మిల్లీ లీటర్లు ఎకరానికి లేదా క్లోరిఫెరిఫాస్ 500 మిల్లీలీటర్లు ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. మిరపలో సస్య రక్షణ చర్యల గురించి లామ్ శాస్త్రవేత్త డాక్టర్ రాధికా రమ్య వివరించారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.శ్రీదేవి మాట్లాడుతూ పశు సమర్థక శాఖలో ఉన్నటువంటి వివిధ పథకాల గురించి చెప్పారు. ఉద్యాన శాఖలో అమలవుతున్న పథకాలను రైతులు వినియోగించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి యు.శ్రీనిత్య కోరారు. గ్రామ ఉద్యాన సహాయకులు బి.రాజు, రైతులు పాల్గొన్నారు.

ఇసుక బుకింగ్ ఆన్‌లైన్‌లో కనిపించని పల్నాడు

పనుల్లేక అడ్డాల వద్ద భవన నిర్మాణ కార్మికుల పడిగాపులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పల్నాడు జిల్లాలో ఇళ్ల నిర్మాణదారులకు ఇసుక సరఫరా లేక పనులు కుంటుపడ్డాయని, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి తగ్గి అడ్డాల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోందని పల్నాడు భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాద్‌రావు అన్నారు. స్థానిక పుతుంబాక భవన్లో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఇసుక ఆన్లైన్ బుకింగ్ చూపించకపోవడంతో ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక అందడం లేదన్నారు. ఆన్లైన్ బుకింగ్ ఉన్నా ఇచ్చిన సమయం అరగంటలో ఆన్లైన్ కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారే చేసుకోగలుగుతున్నారని, సామాన్యులు తెచ్చుకోలేకపోతున్నారని చెప్పారు. ఆన్లైన్ చేసుకుందామని ఆన్లైన్ సెంటర్‌కు వెళితే ఆ కంప్యూటర్ సిస్టంలో పల్నాడు జిల్లా చూపటం లేదని నెల్లూరు, కర్నూలు జిల్లాలు మాత్రమే చూపిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లాలోని ఇసుక డంపింగ్ యార్డులను పుష్కలంగా ఇసుకతో నింపి పల్నాడు జిల్లాను కూడా ఆన్లైన్లో పొందుపరిచి బుకింగ్‌ను సరళతరం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం పట్టణ అధ్యక్షులు మొగల్ ఆదాంషా, కార్యదర్శి జి.సాల్మన్ రాజు పాల్గొన్నారు.

కవి రమేష్‌కు 'గుర్రం జాషువా అవార్డు'



ప్రజాశక్తి - వినుకొండ

పట్టణానికి చెందిన రచయిత ప్రముఖ కవి కెజె.రమేష్‌ను 'గుర్రం జాషువా అవార్డు'కు గుంటూరు దళిత రచయితల సంఘం ఎంపిక చేసింది. గుంటూరులో గురువారం ఈ అవార్డును రమేష్‌కు ప్రదానం చేయనున్నారు. 10కి పైగా గ్రంథాలు ప్రచురించిన రమేష్‌కు 'వినుకొండ నుండి విశ్వనారుడు' రచన ద్వారా మంచి పేరు వచ్చింది. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

చెట్టు కోసం పట్టుదలగా



ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఇటీవల భారీ వర్షాలకు నేలకొరిగిన వృక్షాన్ని ఎలాగైనా బతికించుకోవాలని ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యాపకులు ప్రయత్నిస్తున్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 30 ఏళ్ల నాటి భారీ చెట్టు ఇటీవల వానలకు నేలకొరిగింది. ఆ చెట్టు కొమ్మలను తొలగించి బతికేందుకు వీలుగా మానును తీసుకెళ్లి కళాశాల ఆవరణంలోని మరోక చోట పెద్ద గుంతలో పొక్లెయినర్ల ద్వారా నాటించారు. కొన్ని దశాబ్ధాలపాటు ఎంతోమంది విద్యార్థులకు నీడనిచ్చిన చెట్టును కాపాడుకోవాలనే తనపనతోపాటు పర్యావరణ పరిరక్షణ కోసం చేయిచేయి కలిపిన అధ్యాపకుల కృషిని అందరూ అభినందిస్తున్నారు.



భయపెడుతున్న జంతువులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పట్టణంలో ఏ వీధి చూసిన ఆవుల మందలు, కుక్కలు, కోతుల సంచారంతో ప్రజలు బేంబేలెత్తుతున్నారు. ఆవులైతే రహదారులపైనే పండుకొని రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి. కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ వచ్చివెళ్లేవారిపై దాడులు చేస్తున్నాయి. వీటికితోడు కోతులు కూడా ఎగబడుతున్నాయి. విద్యార్థులు పాఠశాలలకు వచ్చివెళ్లే క్రమంలో ఏమి దాడి చేస్తాయోననే భయపడుతున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని 15న ధర్నాలు



వినతిపత్రం ఇస్తున్న నాయకులు వై.నేతాజీ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీల సమస్యలపై మంగళవారం ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకులు స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ కార్యాల యంలో, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి హెల్పర్లకు వర్కర్స్‌పోస్టులు ఇవ్వాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, కాండమేంట్ బిల్లు మూడు రూపాయలు చేయాలని, టాయిలెట్స్ లేని అంగన్వాడి భవనాలకు టాయిలెట్లు నిర్మించాలని, స్థలాలు కేటాయించబడి భవనాలు నిర్మాణం జరగని కేంద్రాలకు భవనాలు నిర్మించాలని, అంగన్వాడీ కేంద్రాలకు వంట పాత్రలు, గ్యాస్ స్టవ్‌లు రెండవ సిలిండర్ సరఫరా చేయాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అంగన్వాడి వర్కర్ ఖాళీ పోస్టులకు అర్హులైన హెల్పర్లు దరఖాస్తు చేసుకొని ఏడాది పైగా గడిచిందని వీరందరికీ ఇంటర్వ్యూలు చేసి, ఎంపిక లిస్టు తయారుచేసి కూడా ఆరు నెలలు పైగా గడిచిందని, కానీ ఇంతవరకు వారికి పోస్టింగులు ఇవ్వకపోవడం వల్ల అంగన్వాడీ కేంద్రాలలో ఇద్దరు చేయాల్సిన చోట ఒక్కరే చేస్తున్నారన్నారు. దీంతో కేంద్రాలలోని పిల్లలకు సరైన సేవలు అందట్లేదన్నారు. హెల్పర్స్‌కి ప్రమోషన్లు, ఖాళీ పోస్టుల భర్తీ, మినీ సెంటర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇప్పటికే అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేవట్లేదని, కావున అక్టోబర్ 15న అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గుంటూరు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించబోతున్నామని నాయకులు తెలిపారు. ఈలోగా సమస్యలు పరిష్కారం చేసి అంగన్వాడి కేంద్రాలలో మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు తగు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వై.నేతాజీ, జిల్లా అధ్యక్షులు ఏవియన్ కుమారి, జిల్లా నాయకులు కే. హేమలత, ఎల్. నిర్మల జ్యోతి, ఎం.ఆదిలక్ష్మి, కే.స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



తాడికొండ పంచాయతీ కార్మికులతో మాట్లాడుతున్న చింతల శ్రీనివాసరావు

30వ తేదీన కార్మిక ప్రదర్శన, ధర్నాను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు, తాడికొండ, మేడికొండూరు

దేశ వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న గుంటూరులో వెంకటేశ్వరా విజ్ఞాన మందిరం నుండి ఉదయం 10గంటలకు కలెక్టరేట్ వరకూ జరిగే కార్మిక ప్రదర్శన, అనంతరం ధర్నాలో ఆర్టీసీ కాంట్రాక్టు, పీస్ రేట్ కార్మికులు, పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ, ఎపిపిటిడి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం గుంటూరు, తెనాలి డిపో, తాడికొండ పంచాయతీ కార్యాలయం, మేడికొండూరులో ప్రదర్శన, ధర్నా జయప్రదం కోరుతూ ప్రచార కార్యక్రమం, సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ, లక్ష్మణ రావు, శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, ఇతర పర్మినెంట్ కాని కార్మికులకు ఎటువంటి ఉద్యోగ భద్రతా లేదన్నారు. శాశ్వత స్వభావం కలిగిన విభాగాల్లో పనిచేస్తున్న వారందర్నీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. టెండర్ విధానాన్ని రద్దు చేసి కార్మికులం దరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా గ్రీన్ అంబాసిడర్‌ల సమస్యలు పరిష్కరించా లన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, షేక్ హుస్సేన్ వలి, సినియర్ నాయకులు కె బాబుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.తాడికొండ ప్రచారం కార్యక్రమంలో సిఐటియు నాయకులు చింతల భాస్కరరావు నూతక్కి వీరయ్య పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

వరద బాధితుల జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇటీవల వచ్చిన వరదల్లో నష్టపోయిన బాధితుల జాబితాను మంగళవారం మహానాడులోని సచివాలయం ఒకటో నెంబర్‌లో డిస్‌ప్లే చేశారు. జాబితాలో పేర్లు ఉన్న వారికే ప్రభుత్వం అందించే సాయం అందుతుందని ప్రకటిం చారు. దీంతో గుంపులుగుంపులుగా జనం సచివాలయం వద్దకు పరుగులు పెట్టారు. తమ పేరు ఉందా అని అధికారు లను ప్రశ్నిస్తే లిస్టులో చూసుకోండని అధికారుల నుంచి సమాధానం వచ్చింది. దీంతో లిస్టు కోసం జనం ఒకరి మీద ఒకరు పడి హైరానా పడ్డారు. లిస్టు డిస్‌ప్లే చేసిన ప్రాంతంలో కనీసం ఫ్యాన్ సౌకర్యం కూడా లేకపోవడంతో చెమటలు కక్కుతూ బాధితులు తడిసి ముద్దయ్యారు. రాత్రి ఆరు గంటల వరకు కూడా పేర్లు ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి లబ్ధిదారులు కుస్తీ పడుతున్నారు.

నష్టపరిహారం ఇంటి వద్దే ఇవ్వాలి

వరదల్లో నష్టపోయిన నిజమైన లబ్ధిదారులకు వారి ఇంటి వద్దకే నష్టపరిహారం అందజేయాలని ఐద్వా నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి డిమాండ్ చేశారు. లిస్టు అక్కడ పెట్టాం పేరు ఉందో లేదో చూసుకోమని చెప్పడం బాధ్యతా రాహిత్యమన్నారు. లబ్ధిదారులందరికీ న్యాయం చేయాలని కోరారు. ప్రతిఒక్కరికీ ఇంటింటికీ తిరిగి నష్టపరిహారం అందజేయాలని, లేదంటే బాధితులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

కౌలు రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయం ఇవ్వాలి

ప్రజాశక్తి -మేడికొండూరు

అన్నదాత సుఖీభవ పథకము క్రింద సాగు చేసే కౌలు రైతులు, దేవాలయ భూములు సాగుదారులకు రూ. 20వేలు పంటరుణమివ్వాలని కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్‌చేశారు. మంగళవారం మండలం లోని పాలడుగులో గ్రామ ఉద్యాన శాఖ అసిస్టెంట్ అధికారి శ్రావణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం నాయకులు బొట్ల రామకృష్ణ మాట్లాడుతు భూ వివరాలతో సంబంధం లేకుండా సాగు చేసే కౌలు రైతులకు ఈ క్రాప్ నమోదు చేయాలన్నారు. భూ యజమానితో సంబంధం లేకుండా రెవెన్యూ అధికారులే కౌలుదారులను గుర్తించి, కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ క్రాప్ చేసిన ప్రతి ఎకరమునకు ఉచిత పంటల బీమా పథకంలో నమోదు చేసి ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లించాలి అన్నారు. నష్టపోయిన పంటలకు రైతులకు నేరుగా ఎకరానికి రూ 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి అన్నారు. కార్యక్రమంలో నాయకులు శాఖమూరి సురేష్, మంగ మూరి వెంకట్రావు, కే లక్ష్మీనారాయణ, హరిబాబు, ఏ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజధానిలో అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి

మహాసభలో పలు తీర్మానాలు ఆమోదం

ప్రజాశక్తి - తాడేపల్లి

అమరావతి రాజధాని ముఖద్వారమైన ఉండవల్లిలో కొండవీటి వాగు వల్ల వరద ముంపునకు గురై పంట నష్టపోయిన రైతులక వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, కొండవీటి వాగు వల్ల పంటలుముంపునకు గురికాకుండా శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని , యు వన్ జోన్‌ను ఎత్తివేయాలని, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు వేసుకుని నివసిస్తున్న పేదలకు ఇళ్లపట్టాలు, అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఉండవల్లి ఉప్పునీళ్ల బావి, ఎస్‌టికాలనీ వద్ద సమస్యగా మారిన డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని సిపిఎం ఉండవల్లి 1,2 శాఖల మహాసభలు తీర్మానాలు చేశాయి. మంగళ వారం నిర్వహించిన శాఖ మహాసభలకు పలకలూరి గాంధీ, పిరాఘవులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం రవి మాట్లాడారు. రాజధానిలో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని, ప్రమాదకరంగా మారనున్న కేంద్ర



మహాసభలో మాట్లాడుతున్న ఎం రవి

ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలను ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. తొలుత సిపిఎం పతాకాన్ని నాయకులు ఈమని రామారావు ఆవిష్కరించారు. అనంతరం మహాసభ ఒకటవ శాఖ కార్యదర్శిగా వల్లభాపురం వెంకటేశ్వరరావు, రెండో శాఖ కార్యదర్శిగా తక్కిళ్లపాటి బక్కిరెడ్డిని ఏన్నుకున్నారు.

27న గుంటూరులో జాషువా సభను జయప్రదం చేయండి

మంగళగిరి, తాడేపల్లిలో కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి, తాడేపల్లి :గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా ఈ నెల 27వ తేదీ గుంటూరు బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం, ప్రజా నాట్యమండలి, కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో జరిగే జయంతి సభను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జరిగే సభలో 2024 గుర్రం జాషువా కవితా పురస్కారం అంద జేయనున్నన్లు తెలిపారు. సభను జయప్రదం చేయాలని మంగళగిరి ప్రజాసంఘాల కార్యాలయంలో నాయకులు గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ సభ్యులు జెవి రాఘవులు, కెవిపిఎస్ నాయకులు వై కమలాకర్, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్య, వివి జవహర్లాల్, టి శ్రీరాములు, డివైఎఫ్‌ఐ నాయకులు ఎస్ గణేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్ కోటేశ్వ రరావు పాల్గొన్నారు.



మంగళగిరిలో



తాడేపల్లిలో

తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్ లో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంక టేశ్వర్లు, నాయ కులు డివి భాస్కం`రెడ్డి, గంజి శ్రీని వాసరావు, చింతా శ్రీరామ్, దుర్గి కోదండరామయ్య కరపత్రాలను ఆవిష్క రించారు. మంగళ గిరి, తాడేపల్లి ప్రాం తాల నుండి భారీగా హాజరై సభను జయ ప్రదం చేయాలని నాయకులు కోరారు.

తప్పుడు కేసులు నమోదు చేశారు

సోనోవిజన్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎమ్‌డి భాస్కరమూర్తి

ప్రజాశక్తి - మంగళగిరి :తన కుటుంబం పై తప్పుడు కేసులు నమోదు చేశారని సోనోవిజన్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పి భాస్కర మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో తాను 2017 డిసెంబర్ నెలలో పాత కళాబారు చెందిన స్థలాన్ని రెండు కోట్లకు స్థలం కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లుగా తెలిపారు. ఆ స్థలాన్ని వివాదం చేసి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ మంగళగిరి పోలీస్ స్టేషన్లో తనతో పాటు తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై ఖలీల్ రెస్టారెంట్ల యజమాని తప్పుడు ఫిర్యాదు చేయడం తనను తీవ్రంగా బాధపడ్డానని తెలిపారు. తాను దౌర్జన్యం చేసినట్లు ఫిర్యాదుదారు ఖలీల్ రెస్టారెంట్ల యజమాని చేస్తున్న ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదని పేర్కొన్నారు. తాను కొనుగోలు చేసిన స్థలాన్ని భూ బదలాయింపు కోసం దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. అనుమతి రానందునే అక్కడ నిర్మాణాలు ప్రారంభించలేదని అన్నారు. ఈ విషయంలో కోర్టులో న్యాయం లభిస్తుందని నమ్మకం తనకు ఉందని అన్నారు. తాను కొనుగోలు చేసిన స్థలాన్ని తప్పుడు పత్రాలతో దక్కించుకోవాలని ఫిర్యాదు దారు భావిస్తుండడం సరి కాదని పేర్కొన్నారు. తన వ్యాపార వ్యవహారాల్లోకి తొంగి చూడని వద్ధులైన తన తల్లిదండ్రుల పేర్లను పోలీస్ కేసులో చేర్చడం ఆవేదనకు గురయ్యానని పేర్కొన్నారు. ఆ భూమిని వ్యాపార కార్యక్రమాలకు కాకుండా సమాజ సేవ కోసం వినియోగించేలా ట్రస్టుకు రాసి ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు భాస్కర్ మూర్తి పేర్కొన్నారు. తమ సంస్థ వ్యాపార కార్యకలాపాలు సజావుగా సాగడంతో పాటు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో తాము వ్యవహరిస్తున్నామన్నారు.



మణిపాల్‌లో బాలుడికి కాలేయ మార్పిడి విజయవంతం

ప్రజాశక్తి-తాడేపల్లి

హెపాటోబ్లాస్టోమాతో బాధపడుతున్న నాలుగేళ్ల బాలుడికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విజయవంతంగా నిర్వహించినట్లు మణిపాల్ హాస్పిటల్, సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్ ప్రకటించాయి. డాక్టర్ ప్రదీప్ థామస్ చెరియన్ నేతృత్వంలో వైద్యులు చేసిన ఈ శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలు మంగళవారం మణిపాల్ ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. పొత్తికడుపు నొప్పి, వాపు లక్షణాలతో బాధపడుతున్న నాలుగు సంవత్సరాల బాలుడిని 31 జూలైలో మణిపాల్ ఆసుపత్రిలో చేర్చారు. సమగ్ర పరీక్షల్లో ఆ బాలుడి కాలేయం కుడి లోబ్‌లో తక్కువ స్థాయి జీవక్రియపరంగా గాయం ఉన్నట్లు వెల్లడైంది. హిస్టో పాథలాజికల్ పరీక్ష ద్వారా హెపాటోబ్లాస్టోమా సమస్య ఉందని నిర్ధారించారు. ఇది పిల్లల్లో కాలేయ కేన్సర్ అరుదైన రూపం. బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నందున లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ తప్పనిసరి అని నిర్ధారించారు. ఆగస్టు ఒకటో తేదీన కాలేయ మార్పిడిని విజయవంతంగా నిర్వహించి చిన్నారికి కొత్త జీవితాన్ని అందించింది. ఈ సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ సిఎంఆర్‌ఎఫ్ ద్వారా ప్రభుత్వం అందించిన నిధులు, మణిపాల్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో నాలుగేళ్ల బాలుడికి కాలేయ మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించినట్లు చెప్పారు. రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన ఫలితాలను అందించడానికి మణిపాల్ వైద్య బృందం కట్టుబడి ఉందన్నారు.

పౌష్టికాహార మాసోత్సవాల ర్యాలీ

ప్రజాశక్తి - వినుకొండ

పౌష్టికాహార-మాసోత్సవాలు వినుకొండ ఎ-సెక్టారు వినుకొండ ఏ-సెక్టార్ పరిధిలోని అంగనవాడి కేంద్రం పోలేరమ్మ గుడి బజార్ నందు సిడిపిఓ ఎం అనురాధ మేడం ఆధ్వర్యంలో పౌష్టికాహార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సభ అనంతరం పట్టణములో ర్యాలీగా వెళ్లారు. ముఖ్యఅతిథిగా వినుకొండ మండలం ఎంపిడిఓ కె.సుందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ జి.శేషకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలలో భాగంగా ఆకుకూరలు, చిరుధాన్యాలు, మునగాకు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అంగనవాడి వారు అందజేసే పౌష్టిక ఆహారాలను గర్భవతులు, చంటిబిడ్డ తల్లులు, తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్.మరియమ్మ, ఎస్‌కె.అబిదా బేగం, సిహెచ్. సూచరిత, సిహెచ్.షహనాజ్ బేగం, పి.ఫిరాదు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు

విదేశీ విద్యపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఐక్యు ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి శ్రీబాబా గురుదేవ్ డిగ్రీ కళాశాలలో మంగళవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ క్యు ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఎండి.ఉప్పు, గురుప్రసాద్ విదేశీ చదువులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అమెరికా, యూకే, కెనడాలలో చదువుకుంటే ఎలా ఉంటుంది, వాటి వల్ల ఉపయోగాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్‌ఓడీలు, యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులంలో ప్రజా సంఘాల సందర్శన

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని వంకాయలపాడు పంచాయతీ, బోయపాలెం పరిధిలోని గల కొండవీడు కొండ సమీపంలో ఉన్న డాక్టర్.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఏఐవైఎఫ్, ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ టీచింగ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్సీ, ఎస్టీ, బిసి ఇతర ప్రజా సంఘాల నాయకులు మంగళవారం సందర్శించారు. ప్రధానోపాధ్యాయులైన టి. హనుమంతరావును పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సకాలంలో పోలీసులు స్పందించకుండా ఉంటే విద్యార్థుల పరిస్థితి ఏమిటని ప్రశ్నలు సంధించారు. ఈ మేరకు పోలీస్ వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుని కలుస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బి.శ్రీను నాయక్, చెన్నకేశవుల రాంబాబు, సలికినీడి నాగరాజు, తుర్లపాటి వెంకట నగేష్, పుట్టా వెంకట బుల్లోడు,సింగు లెనిన్ బాబు, ప్రత్తిపాటి చిన్న,బి. రాంబాబు నాయక్, బి.వెంకట్, బి.రాంబాబు నాయక్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి లక్ష్మారెడ్డికి పలువురి నివాళి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మాజీ ఎంఎల్ఎ పిన్నెల్లి లక్ష్మారెడ్డి 3వ వర్ధంతి కార్యక్రమం ఆయన కార్యాలయంలో మంగళవారం ఉదయం ఘనంగా జరిగింది. పార్టీలకు అతీతంగా పలు పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ డాక్టరు యరమల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పిన్నెల్లి లక్ష్మారెడ్డి ఎం.ఎల్.ఎగా పని చేసిన కాలంలో మాచర్ల నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన సేవలను ప్రజలు మరువలేరన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకే 'పొలం పిలుస్తుంది'

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకు ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నరసరావుపేట నియోజకవర్గంలో మంగళవారం రొంపిచర్ల నరసరావుపేట మండలాలలో పలు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఆయా గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న పత్తి, వరి, మిర్చి పొలాలను శాస్త్రవేత్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ.మురళి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి మంగళ, బుధవారాలలో రోజుకు రెండు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఆయా గ్రామాలలో పంట పొలాలను పరిశీలించి పంటలోని సూక్ష్మ లోపాలను గుర్తించి శాస్త్రవేత్తలతో సరైన సలహాలు, సూచనలు గ్రామ సభలో ఇస్తారన్నారు. డాట్ సెంటర్ ప్రధాన శాస్త్రవేత్త వెంకట రాములు వరి పంటలో రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. వరిలో ప్రధాన పంటలో ఐదు నుండి పదిరోజులు దాటిన తర్వాత రైతులు కాంప్లెక్స్ ఎరువుల వాడకం తగ్గించాలని వివరించారు. రైతులు వరిలో కాంప్లెక్స్ ఎరువులు తక్కువగా వాడుకొని సూక్ష్మ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాలన్నారు. బ్యాక్టీరియా ఎండు తెగులు ఎలా నివారించుకోవాలో వివరించారు. మిరపలో పంటల ప్రధాన శాస్త్రవేత్త రజిని యాజమాన్య పద్ధతులు వివరించారు. పశు వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పశు పోషకులు గాలి కొంటి వ్యాధికి టీకాలు వేయించాలని, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం విధి విధానాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రధాన శాస్త్రవేత్తలు మస్తానమ్మ, ఎంఎఓ శివ లలిత, విఎఎ రాజశేఖర్, వేమారెడ్డి, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం లారీ సరుకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



విజయవాడ వరద బాధితుల సహాయార్థం వైసిపి నాయకులు, కార్యకర్తల సహాయ సహకారాలతో నిత్యవసర వస్తువులు, దుస్తులతో నరసరావుపేట నుండి ఏర్పాటు చేసిన రెండు వాహనాలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదలలో విజయవాడ నగరం అతలాకుతలమైందని ఆహారం లేక, ఉండటానికి చోటులేక అనేకమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నెల 12న తన పుట్టినరోజు వేడుకను రద్దు చేసుకొని వరద బాధితులకు సహాయం చేద్దామని కార్యకర్తలకు ఇచ్చిన పిలుపు మేరకు వైసిపి నాయకులు, కార్యకర్తలు స్పందించి సమకూర్చిన రూ.10 లక్షల విలువైన 50 క్వింటాళ్ల బియ్యం, వంటనూనెలు, కందిపప్పు పసుపు, కారం, దుప్పట్లు చీరలు, దుస్తులతో వాహనాలకు నింపి రెండు లారీలను జెండా ఊపి ప్రారంభించామని తెలిపారు. ఇందులో వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. సహాయం అందని వరద బాధితులకు సహాయం చేయాలని కోరుతూ విజయవాడ 1వ పట్టణ పరిధిలోని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, 2వ పట్టణ పరిధిలో మల్లాది విష్ణులకు సహాయం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెవెన్యూ నిర్లక్ష్యం.. భూమి మరొకరి పరం..

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా: రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఒకరి భూమి మరొకరికి ఎక్కించారని రీ సర్వే, ఎల్ పి నెంబర్లు రద్దు చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పిడిఎం నాయకులు డిమాండు చేశారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు వినతిపత్రం అందజేశారు. పిడిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, జగన్ ఫొటోతో ఉన్న పాస్ పుస్తకాలను రద్దు చేశామని, ఎల్‌పి నంబర్ల రద్దుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డ సర్వేయర్ బి.రామాంజనేయులు ఆక్రమణలకు పాల్పడ్డారని అతనిపై చర్య తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడంతో రైతులు సమస్యలు ఏమి పరిష్కారం కాలేదని అసలు సమస్య భూమి రీ సర్వే, ఎల్ పి నెంబర్ల మూలంగా రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని దీనిని సరిచేసి అక్రమాలకు పాల్పడ్డ రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. పిడిఎం నాయకులు ఎన్.రామారావు, బీసీ నాయకులు బి.శ్రీనివాసరావు, పిడిఎం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ పాల్గొన్నారు.

వంద రోజుల పాలనపై కరపత్రాలతో ప్రచారం



ప్రజాశక్తి - వినుకొండ

శావల్యాపురం మండలం వేల్పూరులో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, కలెక్టర్ పి.అరుణ్‌బాబు, టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో 100మంచి పనులు చేసిందని ప్రజలకు చెప్పడం తమ బాధ్యత, కర్తవ్యమన్నారు. దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. అక్టోబర్ 2న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా అర్హత ఉన్న ప్రతిఒక్కరూ పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

కూటమి ప్రభుత్వం పాలన వంద రోజులు పూర్తైయిన సందర్భంగా ప్రజలకు చేసిన మేలును తెలియజేస్తున్నామని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. పాపాయపాలెం, బెల్లంకొండ గ్రామాల్లో టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకులు, గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, రాష్ట్ర టిడిపి మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి పిఎస్కే మస్తాన్ షరీఫ్‌తో కలిసి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటా కరపత్రాలు అందజేసి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. బెల్లంకొండలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని, పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో బెల్లంకొండ సర్పంచి గడ్డిపర్తి, జ్యోతి సముద్రం, నల్లమేకల లక్ష్మీనారాయణ, తమ్మిశెట్టి సత్యనారాయణ, వెన్నా సీతారామిరెడ్డి, సిద్దల నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మారెడ్డి, వర్ల వెంకటేశ్వర్లు, అక్కల వెంకట రామిరెడ్డి, రహీమ్, రసూల్, గుడిసె కొండయ్య, పిన్నెబోయిన శ్రీనివాసరావు, అసులు జగన్, తమ్మిశెట్టి రామకష్ణ, గుంజా గంగారావు, ఓర్చు ఆనంద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తైన సందర్భంగా మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికి వెళ్లి గోడలపై 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరీముల్లా, టిడిపి పట్టణ అధ్యక్షుడు పి.సమద్‌ఖాన్ ప్రధాన కార్యదర్శి మద్దు మాలరవి, సీనియర్ మహిళా నాయకులు మిరియాల రత్న కుమారి, తెలుగు మహిళ అధ్యక్షురాలు అమరా రమాదేవి. టిడిపి అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు, టిడిపి నాయకులు షేక్ అజారుద్దీన్, ఆళ్ల సీతారామిరెడ్డి. ముల్లా కరిముల్లా, తోట బ్రహ్మస్వాములు, నాగపూర్ణ ఒంటిపులి వెంకట్, శివరావు, టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగా మంగళ వారం పట్టణంలోని 27వ వార్డులలో ఇంటింటికి వెళ్లి మంచి ప్రభుత్వం అనే స్టికర్ని ఇంటింటికి మన ప్రభుత్వం గురించి వివరిస్తూ ఇంటి గోడలకు స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో వివిధ హోదాలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర అభివద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందనీ సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా, 100 రోజుల పరిపాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తేదీన పెన్షన్లు మరియు జీతాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు టిడిపి నాయకులు డి.నాగేశ్వరరావు జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం గర్వించే తత్వశాస్త్రవేత్త సచ్చిదానందమూర్తి



ప్రజాశక్తి - తెనాలి

దేశంలో ఆరుగురు తత్వశాస్త్రవేత్తలలో పద్మ విభూషణ్ కొత్త సచ్చిదానందమూర్తి ఒకరని ప్రముఖ కథారచయిత వాడ్రేవు చిన్న వీరభద్రుడు అన్నారు. స్థానిక బ్రిపాలెం రోడ్డులోని వివేకానంద సెంట్రల్ స్కూల్లో మంగళవారం సచ్చిదానందమూర్తి శతజయంతోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ పాత్రికేయులు బిఎల్.నారాయణ సచ్చిదానందమూర్తి జీవిత విశేషాలతో రూపొందించిన సంపుటిని ఆవిష్కరించారు. ఈ సభ వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న వీరభద్రుడు మాట్లాడుతూ చైనా, జపాన్ దేశాలు ప్రపంచంలోని తత్వవేత్తలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అనంతరం కొత్త సచ్చిదానందమూర్తికే డాక్టరేట్ ఇచ్చినట్లు చెప్పారు. నేటి తరానికి తత్వవేత్తల గురించి పట్టించుకునే తీరిక లేదని వ్యాఖ్యానించారు. వ్యక్తి జీవనశైలిని పటిష్టం చేసుకునే విధంగా మార్చగలిగింది ఒక తత్వవేత్త మాత్రమేనని అన్నారు. షాజహాన్ కుమారుడు ధారాషికో మన ఉపనిషత్తులను తొలిసారిగా పర్షియన్ భాషలోకి మార్చి ప్రపంచానికి పరిచయం చేశారని, తదుపరి అవి పలు భాషల్లోకి అనువదించబడ్డాయన్నారు. తత్వవేత్తల గురించి నేటి యువతకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దళిత సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గుజ్జర్లమూడి కపాచారి మాట్లాడుతూ నాగార్జున విశ్వవిద్యాలయానికి ఆ పేరు పెట్టడంలోనూ, గుంటూరు విజయవాడ మధ్య ప్రాంతంలో దానిని ఏర్పాటు చేయడంలోనూ సచ్చిదానందమూర్తి పాత్ర ఉందన్నారు. జన చైతన్య వేదిక అధ్యక్షులు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ భారతదేశానికే తత్వశాస్త్రంలో గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తి సచ్చిదానందమూర్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత బిఎల్ నారాయణ, మరో రచయిత జుగాష్ వలిని సత్కరించారు. ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలను బహుకరించారు. కార్యక్రమంలో వివేక డైరెక్టర్ డాక్టర్ కె.రామరాజు, సచ్చిదానందమూర్తి కుమారుడు కృష్ణ, నాగళ్ళ వెంకటరత్న, భీమేశ్వర ప్రసాద్, ప్రముఖ బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీంజానీ, నర్రాల రామలింగాచారి పాల్గొన్నారు.



నందం అబద్దయ్యకు పలువురు శుభాకాంక్షలు


ప్రజాశక్తి - మంగళగిరి

నూతనంగా ఆంధ్రప్రదేశ్ పద్మశాలియ సంక్షేమం అండ్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నందం అబద్దయ్యను పాత మంగళగిరిలో ఆయన నివాస గృహంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, తెలుగు మహిళా నాయకురాలు మన్నెం అనిత కలిసి మంగళవారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ నందం అబద్దయ్య, వెంకటలక్ష్మీ దంపతులను మన్నెం రమేష్ బాబు, అనిత దంపతులు శాలువాతో సత్కరించి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం మాజీ వైస్ చైర్మన్ మన్నెం మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన నందం అబద్దయ్యను పార్టీ అధిష్టానం గుర్తించి కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు ఇవ్వటం అభినందనీయమన్నారు. కార్పొరేషన్ నూతన చైర్మన్‌గా పద్మశాలీల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

సహాయక సంఘాలకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లిపర

ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందించి మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వమని ప్రజల చేత మెప్పు పొందిన ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యమని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కొల్లిపర పాల కేంద్రం కళ్యాణ మండపంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ వందరోజుల పాలనలో ప్రజలకు చేకూరిన ప్రయోజనాల గురించి వివరించారు. మహిళాభివృద్ధికి కోటమీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. రుణాలు తీసుకున్న స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలి అన్నారు. అనంతరం 170 స్వయం సహాయక సంఘాలకు రూ.24 కోట్ల రుణ మంజూరు పత్రాలను మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో డిపిఎం రాజకుమారి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, అధికారులు, నాయకులు పాల్గొనఆనరు.



నదిలో వ్యర్థాలను తొలగించిన కెఎల్‌యు విద్యార్థులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్



పవిత్రమైన నదులను చెత్తాచెదారం వేసే డంపింగ్ యార్డులుగా చూడకూడదని, నదుల పవిత్రతను కాపాడుకోవాలని, కృష్ణా నది పరీవాహక ప్రాంతంలోకి ఇటీవల వరదలకు కొట్టుకువచ్చిన వ్యర్థాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తొలగించినట్లు కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రాతూరు పరిధిలోగల కృష్ణా నది ఒడ్డుకు వచ్చిన ప్లాస్టిక్ సంచులు, చెత్తాచెదారాలను యూనివర్శిటీ వ్యవసాయ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మంగళవారం తొలగించినట్లు ఆయన పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి రావూరి శివసత్యన్నారాయణ, గ్రామ పెద్ద అరవపల్లి శ్రీనివాసరరావులు సూచించారు. వాలంటీర్లు సేకరించిన వ్యర్థాలను ఒకచోటవేసి దగ్ధం చేసినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ తెలియచేశారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్లు పి.సురేష్, జి.చంద్రశేఖర్లు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను పలువురు అభినందించారు.

వర్శిటీలో సత్యసోదక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని మహాత్మాజ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో సత్యసోదక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పూలే దంపతులకు ఘననివాళులు అర్పించారు. పూలే అధ్యాయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఎం.త్రిమూర్తిరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. పూలే దంపతుల త్యాగాలు మరువలేనివన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ పూలే దంపతుల సేవలు ఈ దేశం మరువలేనివన్నారు. వీరు మొట్టమొదటగా స్త్రీల కోసం విద్య, అభివృద్ధి కోసం సత్యశోధక్ సమాజ్ (సత్యం అన్వేషకుల సంఘం) అనే సంస్కరణ సమాజాన్ని స్థాపించారన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చల్లపల్లి స్వరూపరాణి, సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య, ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.ప్రమీలరాణి, పూలే అధ్యయన కేంద్రం ప్రోగ్రామర్ బి.కోటి యాదవ్, బిసి ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఐ.సాయిరామ్, ఎన్.శ్రీనివాసరావు, నీలకంటేశ్వరరావు, డిల్లీస్వరరావు, బీసీ ఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, గణేష్, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు నితీష్, శ్రీను, పరిశోధకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కిలారుతో కలిసి జనసేనలో చేరతాం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య ఆధ్వర్యంలో తామంతా ఈనెల 26న జనసేనలో చేరనున్నట్టు ఇటీవల వైసిపికి రాజీనామా చేసిన పలువురు కార్పొరేటర్లు తెలిపారు. కార్పొరేటర్లు సంకూరు శ్రీనివాస్, కనకదుర్గ, ఇర్రి ధనలక్ష్మీ తదితరులు మంగళవారం రోశయ్యను కలిశారు. ఈనెల 26న పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరనున్నట్టు రోశయ్య ఈ సందర్భంగా కోరారు. వట్టిచెరుకూరు, ముట్లూరు, సౌపాడు తదితర గ్రామాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కిలారు వెంకట రోశయ్య ను కలిసి మర్యాద పూర్వకంగా కలిసి మద్దతును తెలియజేశారు.

పలు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : రైతుసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగపరచుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.ప్రేమసాగర్ అన్నారు. మంగళవారం తెనాలి మండలం కొలకలూరు, గుడివాడ గ్రామాల్లో రైతులకు పంటల్లో చీడపీడలు వాటి నివారణ, ఇ-క్రాప్ పంట విధానాలపై అవగాహన కల్పించారు. **దుగ్గిరాల :** పంట పొలాలు చీడ పీడల బారిన పడకుండా రైతులు తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని తెనాలి ఏడిఏ ఎన్.ఉషారాణి తెలిపారు. పేరుకలపూడి ఈమనీ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. **ప్రజాశక్తి - పెదనందిపాడు :** మండలంలోని రావిపాడు, గోగులమూడి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారిని బి సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రత్తి పంటను పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి, ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు గురించి వివరించారు.



నిరాశ్రయులకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో వరదల వల్ల కొండచరియలు విరిగిపడి నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు టిడిపి నాయకులు నిత్యావసర సరుకులు సోమవారం పంపిణీ చేశారు. పట్టణంలోని గండాలయపేట, కొత్తపేట, ద్వారకానగర్‌లో ఉపాధి కోల్పోయిన 47 కుటుంబాలకు సరుకులు అందజేశారు. ఒక్కొక్క కుటుంబానికి 30 కేజీల బియ్యం, ఐదు రకాల నిత్యావసర సరుకులను సచివాలయ సిబ్బందితో కలిసి టిడిపి నాయకులు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మంగళగిరి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వాకా మాధవరావు, గుంటూరు పార్లమెంటరీ సాధికార సమితి సభ్యుడు జొన్నాదుల బాలకృష్ణ, వార్డు సచివాలయం సభ్యులు పాల్గొన్నారు

ఎపిఎస్‌పి క్యాంపులో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలోని ఆరవ పటాలములో అమరావతి కంటి ఆస్పత్రి, దుహిత మల్టీస్పెషాల్టి డెంటల్ సెంటర్ వారి సమక్షంలో ఉచిత వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎపి ఎస్‌పి కమాండెంట్ కె.నగేష్‌బాబు ప్రారంభించారు. వైద్య శిబిరంలో బెటాలియన్ సిబ్బంది కంటి, పంటి పరీక్షలను చేయించుకున్నారు. కార్యక్రమంలో బెటాలియన్ ఇన్‌ఛార్జి అడిషనల్ కమాండెంట్ కె.వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కమాండెంట్ డి.వెంకటేశ్వరరావు, అమరావతి కంటి ఆస్పత్రి, దుహిత మల్టీ స్పెషాలిటీ డెంటల్ సెంటర్ వారి వైద్యులు ఎన్.వేణు, కె.శైలజ, బెటాలియన్ యూనిట్ వైద్యులు వివి.భాస్కర్, గౌతమి, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఎన్ఎస్ఎస్‌లో చేరడం ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని నైతిక విలువలు కలిగి ఉంటారని స్థానిక కెఆర్ఆర్ఎం డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండి ఉత్తమ పౌరులుగా సంఘానికి సేవలు అందిస్తారన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కె.పూర్ణచంద్రరావు, కె.సరళదేవి, బి.పద్మ, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి బి,రాంబాబు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - తాడికొండ

సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్స్ విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి రూ.లక్ష డిడి రూపంలో మంగళవారం అందచేశారు. చాలా కాలంగా రెగ్యులర్, కాంట్రాక్టు ఉద్యోగుల వల్లే విధులను నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1800 పార్ట్ టైం టీచర్లను కాంట్రాక్ట్ టీచర్స్‌గా గుర్తించాలని సిఎంను కోరారు. పరిశీలించి న్యాయం చేస్తానని సిఎం హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గురురత్నం, వర్మ, ఇస్మాయిల్, జ్యోతి పాల్గొన్నారు.



ఐజి స్థాయి విచారణతో ప్రయోజనం లేదు

తిరుమల లడ్డూ వివాదంపై ఉన్నత స్థాయి విచారణ అవసరం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

తిరుమల లడ్డు వివాదం పై సిబిఐ లేదా సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరగాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు కోరారు. గుంటూరులోని తన కార్యాలయం మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. హిందుత్వాన్ని రెచ్చగొట్టడానికి చంద్రబాబు నాయుడు లడ్డూ లో కల్తీ వివాదాన్ని సృష్టించారని అయన తెలిపారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ పై ఆయనే ఆరోపణలు చేసి తిరిగి తన కింద పనిచేసే ఐజి స్థాయి అధికారితో సిట్ విచారణ చేయించడం విడ్డూరంగా ఉంద న్నారు. ఆయన కింద పనిచేసే ఐజి ప్రభుత్వం చెప్పినట్టే నివేదిక ఇస్తారన్నారు. అందువల్ల ఈ విచారణకి హేతు బద్ధత ఉండదని ఆయన తెలిపారు. నిజంగా కల్తీ జరిగిందని భావిస్తే నిజమైన దోషులను శిక్షించడానికి సిబిఐ లేదా, సుప్రీంకోర్టు జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరగాలన్నారు. టిటిడి ప్రసాదం తయారీలో కల్తీ జరిగిందని ఎటువంటి ఆధారాలు లేకుండా సిఎం స్థాయి వ్యక్తి ఆరోపణ చేసి చివరికి ఒక ఐజి స్థాయి అధికారితో విచారణ తగదన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలంటే ఉన్నత స్థాయి విచారణ అవసరం అన్నారు. తిరుమల వివాదం పై దీక్ష చేస్తున్న పవన్ కళ్యాణ్ లడ్డూ కల్తీ ఆరోపణలను నిరూపిస్తే తాను పవన్ కళ్యాణ్ బూట్లు తుడుస్తానన్నారు.



మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న డిఇఒ, తదితరులు

జూడో పోటీల్లో జిల్లా విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-గుంటూరు

తిరుపతిలో ఈనెల 22, 23 తేదీల్లో జరిగిన అండర్-14 జూడో స్టేట్ మీట్‌లో గుంటూరు జిల్లాకు చెందిన అడవి తక్కెళ్లపాడు గురుకుల పాఠశాల విద్యార్థి యం.వినోద్‌కుమార్ 45 కెజీల విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించాడని గుంటూరు డిఇఒ పి.శైలజ తెలిపారు. అలాగే చిలకలూరిపేట ఏఎంజి హైస్కూల్ విద్యార్థిని వై.అమూల్య 50 కెజీల విభాగంలో సిల్వర్ మెడల్, అడవి తక్కెళ్లపాడుకు చెందిన విద్యార్థి కె.జాషువా 25 కెజీల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించాడన్నారు. వీరికి కోచ్, మేనేజర్లుగా నాగదుర్గ, కె.ఆనంద్‌కుమార్ వ్యవహరించారన్నారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను, కోచ్, మేనేజర్లను డిఇఒ శైలజ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ మల్లెంపూడి రవి, పిడిలు బి.రమేష్, సిహెచ్.వినయ్‌లు మంగళవారం డిఇఒ కార్యాలయంలో అభినందించారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

ఆర్‌విఆర్‌లో స్వర్ణాంధ్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు : ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో మంగళవారం విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి 'స్వర్ణాంధ్ర-2047' పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ చిత్రపటంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపటమే సిఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, కావున స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్.కె.మద్దినేని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

చలమయ్య, టిజెపిఎస్‌లో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక సంగడిగుంటలోని చలమయ్య డిగ్రీ కాలేజిలో మంగళవారం ఎన్ఎస్ఎస్ డే ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ నిస్వార్థంతో సమాజ సేవే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. చదుకుంటూనే ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావటం అభినందనీయం అన్నారు. 1969లో 40వేల మందితో ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ నేడు నాలుగు మిలియన్ల మంది వాటీర్లను కలిగి ఉందన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఎ.శ్రీధర్ మాట్లాడుతూ వైద్యశిబిరాలు, బందోబస్తులు, ఊరేగింపులు తదితరాలు ఎన్ఎస్-ఎస్ ముఖ్య కార్యక్రమాలని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ కాలేజి ఇన్‌ఛార్జి సుభద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక టిజెపియస్ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం 55 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మేజర్ ఏ.బి.పి.మనోహర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటుగా సామాజిక సేవా భావం కలిగి ఉండాలన్నారు. విద్య జ్ఞానం అందిస్తే, సామాజిక సేవ ఆత్మ సంతృప్తిని కలిగిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ డేను పురస్కరించుకొని పురస్కరించుకొని గత రెండు రోజులనుండి కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, చెస్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్, కళాశాల కార్యక్రమ నిర్వహణ అధికారి ఆర్. జయశైలజ, ఇంటర్ క్యాంపస్ ఇంచార్జ్ జి.సురేష్‌బాబు పాల్గొన్నారు.

బ్యాంకర్లు లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలి : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో బ్యాంకర్లు వార్షిక రుణ ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలకు సక్రమంగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన బ్యాంకర్ల జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి రివ్యూ కమిటీ (డీఎల్ ఆర్ సీ) సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక రుణ ప్రణాళిక మొదటి త్రైమాసికంలో ప్రాధాన్యత, ప్రాధాన్యేతర రంగాలకు కేటాయించిన లక్ష్యాల మేరకు రుణాలను మంజూరు చేయాలన్నారు. ఆగస్టు చివర సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలు, వరద ముంపు వలన వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు పశు సంవర్ధక, మత్స్య, చేనేత రంగాలకు నష్టం వాటిల్లిందని, వరద ముంపు వల్ల చాలా ప్రాంతాల్లో ఇళ్లు దెబ్బతిన్నా యన్నారు. వరద ముంపును ఎస్ఎల్బీసీ ప్రకృతి వైపరీత్యంగా ప్రకటిం చినందున ఆర్బిఐ నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం వ్యవసాయ, వ్యక్తి గత, వాణిజ్య రుణాలను బ్యాంకర్లు రీ షెడ్యూల్, రీస్ట్రక్చరింగ్ చేయా లన్నారు. దీని కోసం బ్యాంకర్లు ప్రభుత్వం వరద ముంపు పరిహారం మంజూరు చేసిన కుటుంబాల వివరాలను ప్రామాణికంగా తీసుకోవా లన్నారు. కౌలు రైతులకు బ్యాంకర్ల వారీగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు పంట రుణాలు ఖచ్చితంగా మంజూరు చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు వ్యాపారాలు ఏర్పాటుకు, గృహ నిర్మాణాలకు, ఉన్నత విద్యకు అత్యధిక ప్రాధాన్యతిస్తు బ్యాంకర్లు రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాథ్, డీసీసీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్, డిజియం ఎస్.జవహర్, లీడ్ బ్యాంక్ మేజేజర్ మహిపాల్ రెడ్డి, ఆర్‌బిఐ మేనేజర్ ఏ.నాగప్రవీణ్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికలు సాధ్యం కాదు

కాంగ్రెస్ నేత ఎన్.తులసిరెడ్డి



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భిన్నత్వంలో ఏకత్వం గల సమాఖ్య వ్యవస్థగా కొనసాగుతున్న భారతదేశంలో జమిలీ ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని మాజీ ఎంపి ఎన్.తులసిరెడ్డి తెలిపారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జమిలీ ఎన్నికలు అవసరమా? సాధ్యమా? అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. తులసి రెడ్డి ప్రసంగిస్తూ జమిలీ ఎన్నికలు నియంతృత్వానికి దారి తీస్తుందని, స్థానిక సమస్యల ప్రాధాన్యతలు తగ్గుతాయని, అవినీతి తారాస్థాయికి చేరుతుందని వివరించారు. ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే మతం, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే ఆహారం లాగా ఒకసారి ఎన్నికలనే ధోరణి అని అవహేళన చేశారు. శాసనమండలి సభ్యులు కె. యస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ జమిలీ ఎన్నికలు అమల్లోకి రావాలంటే రాజ్యాంగంలో ప్రధానంగా ఆరు సవరణలు చేయాలని అన్నారు. జమిలీ ఎన్నికలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, బహు పార్టీల వ్యవస్థను, ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందని తెలిపారు. 2022లోనే జాతీయ లా కమిషన్ జమిలీ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ మౌళిక నిర్మాణానికి, రాజ్యాంగపాలన పద్ధతికి భంగకరం అని తెలిపిందన్నారు. 1967 వరకు దేశంలో లోక్ సభ, శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయని ఆ తర్వాత సంకీర్ణ రాజకీయాలు, సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడ్డాయన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ కోటి లోపు జనాభా ఉన్న 100 దేశాలు ప్రపంచంలో ఉన్నాయని ఇలాంటి పరిస్థితులలో అత్యధిక జనాభా గల రాష్ట్రాలు భారతదేశంలో జమిలీ ఎన్నికలు ద్వారా స్వయం ప్రతిపత్తిని కోల్పోతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత దశాబ్ద కాలంగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ,సిబిఐ, ఇన్కామ్ టాక్స్ వ్యవస్థల ను రాష్ట్రాలలో ప్రభుత్వ ప్రతిపక్ష నేతలపై ప్రయోగించి తమ వైపుకు తిప్పుకుంటున్నారని వివరించారు. జమిలీ ఎన్నికలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూడ గట్టడానికి ప్రజా చైతన్య సదస్సులను రాష్ట్రవ్యాప్తంగా జనచైతన్య వేదిక నిర్వహిస్తుందని ప్రకటించారు. చర్చా గోష్టిలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ప్రముఖ విద్యావేత్త మేకల రవీంద్ర బాబు, రాజ్యాంగ చర్చా వేదిక కన్వీనర్ అవధానుల హరి, నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ తదితరులు ప్రసంగించారు.

జాషువా జయంతి సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు : గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కళాశాల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలను ఎంపిక చేశారు. ఈనెల 26వ తేదీన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, డాక్టర్. రమణ యశశ్వి, జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు చేతులమీదుగా బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్, జిల్లా సహాయ కార్యదర్శి యశ్వంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేయండి : జేసీ భార్గవ్‌తేజ

ప్రజాశక్తి-గుంటూరు : విద్యార్థులందరూ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ పిలుపునిచ్చారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో మంగళవారం ఎన్ఎస్ఎస్ డే కార్యక్రమంలో జేసీ మాట్లాడుతూ విద్యార్థులందరూ సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించడానికి కృషిచేయాలన్నారు. ఇటీవల విజయవాడలో సంభవించిన వరద సహాయక చర్యల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సమీప ప్రాంతాల్లోని ప్రజలకు విద్య, ఆరోగ్యం, పరిసర ప్రాంతాలు, కాలుష్యం, సమస్యలను పరిష్కరించడం, సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ డేను పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు రోగులు, వారి సహాయకులు తోడ్పాటు అందించాలని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచిం చారు. మంగళవారం స్వచ్ఛ హి సేవా లో భాగంగా ఆయన శ్రమధానం చేశారు. ఆసుపత్రి బయట నెలకున్న అపరిశుభ్రత ను ఆయన పరిశుభ్రం చేశారు. నిరూపయోగం గా ఉన్న తాటాకు పందిరిని ఆయన తొలగించారు. హోటల్ ల వద్ద అపరిశుభ్రంగా ఉండటం పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. చెత్త చెదారం తొలగించాలని ఆయన సూచించారు. అనంతరం ఆసుపత్రి గోడలకు రంగులు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రి ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. రోగులు వారి సహా యకులు ఆసుపత్రిలోకి ఏలాంటి వ్యర్థ పదార్థాలను తీసుకుని రావద్దని అన్నారు. ప్రజల దాహార్తి ని తీర్చడం కోసం ఆర్ ఓ మంచినీరును వారం రోజుల్లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. పట్టపు గోపి సహకారంతో ఈ మంచి నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు.

మంగళగిరిలో చేనేత వస్త్రాల స్టాల్స్ ఏర్పాటు

పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత, కమిషనర్ రేఖారాణి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఆటోనగర్‌లోని ఏపిఐఐసీ 11 ఫ్లోర్‌లో చేనేత సంఘాలు, నేత కార్మికులు, మాస్టర్స్ వీవర్స్ ఆధర్యంలో ఏర్పాటు చేసిన చేనేత స్టాల్స్‌ను మంగళవారం చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత, కమి షనర్ రేఖారాణి పరిశీలి ంచారు. కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను చేనేత దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికులు నేసిన వివిధ రకాల దుస్తులు స్టాల్స్‌లో ఉంచారు. అనంతరం ఆమె అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కె సునీత మాట్లాడుతూ చేనేత వస్త్రాల సేల్స్ పెంచడం కోసం ఏపీఐఐసీలో స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చేనేత వస్త్రాల మార్కెటింగ్ పెంచి వారి ఆదాయం పెరిగేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంగళగిరి చేనేతకు పూర్వం వైభవం తీసుకువచ్చేందుకు తన్నేరా సహకారంతో మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏడీ వి వనజ, ఎన్నారై టీడీపీ అధ్యక్షులు డాక్టర్ వేమూరి రవి, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీ దేవి, నాయకులు దామర్ల రాజు, గుత్తుకొండ ధనుంజయరావు, కారం పూడి అంకమ్మరావు, పూట్లబత్తుని లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



చేనేత స్టాల్స్ పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ కే సునీత, కమిషనర్ రేఖ రాణి